# VISITOR - CONTENTS

1) **PREMA SAMRAJYAM - DARSHANAM**
ప్రేమ సామ్రాజ్యం - దర్శనం

2) **PREMA SAMRAJYAM - INVITATION**
ప్రేమ సామ్రాజ్యం - ఆహ్వానం

3) **PREMA SAMRAJYAM - INNER SOUL**
ప్రేమ సామ్రాజ్యం - అంతరాత్మ

4) **PREMA SAMRAJYAM - INDIVIDUAL LIVING**
ప్రేమ సామ్రాజ్యం - వ్యక్తి పర జీవనం

5) **PREMA SAMRAJYAM - WILL**
ప్రేమ సామ్రాజ్యం - మనస్సు

6) **VISITORS - INTERFACE**

7) **VISITOR - HINTS**
సూచనలు

8) **ENTRY AND EXIT PROCEDURE**
ప్రవేశ మరియు బయటకు వెళ్లు విధానము


9) **REQUEST FOR ENTRY PERMISSION**
ప్రవేశ అనుమతి మనవి

10) **NATURAL LAWS TO BE PRACTICED**
పాటించవలసిన ప్రకృతి న్యాయాలు

11) **VISITOR TERMINATION**
**VISITOR** గా ముగింపు

# PREMA SAMRAJYAM - DARSHANAM


## UNIVERSAL GESTURE YANTRA




**Any Person Living in the Spiral way, attains Prema Samrajyam - Darshanam, Experiences Ecstasy.**

# ప్రేమ సామ్రాజ్యం - దర్శనం

## విశ్వస్వరూప భావప్రకటన యంత్రం




**ఏ వ్యక్తి యైన సర్పిళ మార్గంలో జీవిస్తూ ఉంటే,**
**ప్రేమ సామ్రాజ్యం దర్శనాన్ని పొందుతారు,**
**ఆత్మానందాన్ని అనుభవిస్తారు.**

# PREMA SAMRAJYAM - INVITATION

**Living with Liberty & Freedom,**
**Sharing Love,**
**To Experience Ecstasy,**
**Prema Samrajyam invites**
**FRIENDS.**






**For Guiding & Supporting of**
**INDIVIDUAL LIVING,**
**KRIYA BASED LIVING**

**7995114440** **7995224440**


**Parvathipuram, Vizianagaram, A.P.**

**www.premasamrajyam.wordpress.com**

**www.facebook.com/premasamrajyam**

# ప్రేమ సామ్రాజ్యం – ఆహ్వానం

స్వేచ్ఛతో, స్వతంత్రంగా జీవిస్తూ,
ప్రేమను పంచుకొంటూ,
ఆత్మానందాన్ని అనుభవించడానికి,
మిత్రులను ప్రేమ సామ్రాజ్యం ఆహ్వానిస్తున్నది.






వ్యక్తి పర జీవనం, క్రియా పర జీవనం యొక్క
సూచనలు మరియు ఆధారము కొరకు

7995114440 7995224440

పార్వతీపురం – విజయనగరం – ఆంధ్ర ప్రదేశ్

www.premasamrajyam.wordpress.com

www.facebook.com/premasamrajyam

# PREMA SAMRAJYAM - INNER SOUL

## In every being the selfsame inner soul is living.

WITNESS: The inner soul, as eternal undestroyable witness, is watching 'forming thoughts in our interior and telling words, doing works in our exterior'.

LIFE: The inner soul is incessantly notifying us, the unconditional INDIVIDUAL LIVING possessing liberty and freedom, which is natural, precious and agreeable by DHARMA.

KRIYA → CONSEQUENCE: If you live according to the hints conveyed by the Inner Soul and daily practicing the words and works informed by IT → Our BEING attains the STATE OF ECSTASY for a long period, reaches the spires of temple of the soul. Our LIFE is satisfied with the ultimate liberty, LIFE becomes FULL OF BLISS as one festival, as one celebration.

### The Inner Soul's guidelines for worldly life:

1. TRUTH: Elapsed past is a dream, it won't return back. Unknown future is an illusion, it never exists. Which is uncontaminated, boundless, limitless, extraordinary, always shining everywhere without beginning & ending; Living infinitely with non-dual love feeling in everyone, in everything beyond the time & space, birth & death; the Inner Soul merely.

2. DESTINY: 'Now-Here' with the full attention, awareness, alertness observing the environment & situations in our internal and external at rest; Not saying any kind of judgement, not making any decision, without any election receiving the nature with the witness of inner soul; By applying the LIVING KRIYA PRINCIPLES with acceptance, spend life together with all creatures.

# ప్రేమ సామ్రాజ్యం - అంతరాత్మ

## ప్రతి జీవిలోనూ ఒక్కటే అంతరాత్మ నివసిస్తున్నది.

**సాక్షి:** అంతరాత్మ మన అంతరంగంలోన చేస్తున్న ఆలోచనలకు, బాహ్యంగా మనం చెప్పుతున్న మాటలకు, చేయుచున్న పనులకు శాశ్వతంగా నాశనం లేని సాక్షిగా గమనిస్తూ ఉన్నది.

**జీవితం :** అంతరాత్మ నిరంతరం మనకు స్వేచ్ఛాయుత మైన, ధర్మ సమ్మతమైన, ప్రకృతి సహజమైన, అమూల్యమైన, షరతులు లేని స్వతంత్ర వ్యక్తి పర జీవితాన్ని తెలుపుతూనే ఉంటుంది.

**క్రియ ⟶ ఫలితం :** అంతరాత్మ తెలిపే సూచనలను అనుసరిస్తూ, చెబుతున్న మాటలను, పనులను నిత్యము ఆచరిస్తూ జీవిస్తే ⟶ మన ఉనికి ఆత్మానంద స్థితిని ఎక్కువ సమయం పొందుతూ, ఆత్మాలయ శిఖరాలను చేరుకొంటుంది. మన జీవితం అత్యున్నత స్వేచ్ఛతో సంతృప్తి చెందుతూ; ఒక పండుగలా, ఉత్సవంలా ఆనందమయం అవుతుంది.

## లౌకిక జీవనం కొరకు అంతరాత్మ సూచనలు:

**1. సత్యం :** గడిచిన గతం ఒక కల, అది తిరిగి రాదు. తెలియని భవిష్యత్తు ఒక భ్రమ, అది లేనే లేదు. ఆది అంతం లేకుండా అసమ్మిశ్రితంగా ఉంటూ, అపరిమితమై అపూర్వమై అవధులు లేనిదై ఎల్లప్పుడూ అంతటా వెలుగుతున్నది ; కాలానికి ప్రదేశానికి, జననానికి మరణానికి అతీతంగా అన్నింటిలో, అందరిలో అద్వైత ప్రేమ భావంతో అనంతంగా జీవిస్తూ ఉన్నది, అంతరాత్మ మాత్రమే.

**2. విధి :** ‘ ఇప్పుడు - ఇక్కడ ’ పూర్తి శ్రద్ధతో, ఎరుకతో, మెలుకువతో మన అంతరంగంలోన మరియు వెలుపల ఉన్న పర్యావరణాన్ని , పరిస్థితులను విశ్రాంతిగా పరిశీలిస్తూ; ఏ విధమైన తీర్పు చెప్పకుండా, ఏ నిర్ణయం చేయకుండా, ఎటువంటి ఎన్నిక లేకుండా అంతరాత్మ సాక్షిగా ప్రకృతిని స్వీకరిస్తూ ; జీవన క్రియా సూత్రాలను సంపూర్ణ అంగీకారంతో పాటిస్తూ అన్ని జీవులతో కలిసి సహజీవనం గడుపాలి.

# PREMA SAMRAJYAM - INNER SOUL

## In every being the selfsame inner soul is living.

**3. CONSCIOUSNESS:** Misery & distress are unneeded about the things happened. Fear & anxiety are irrelevant about the things will happen. Simply the thing happening now-here in our surroundings is essential, valuable and utilizable. By keeping the whole vision on the things happening in the nature, having absolute contemplation, deal with wiseness.

**4. RESPONSIBILITY:** The words told by our inner soul, the works to be done in life, not showing negligence, not postponing, must be accomplished totally as early as possible without defects & faults. Every moment be in more conscious, not delaying, complete our all life deeds carefully, cautiously in the proper way.

**5. SELF:** Promises, Agreements, Challenges, Oaths, Swearings, Obstinacies, Persistencies, Contracts, Vows, Tie-ups, Conditions, Restrictions, Assurances etc. as time passes separate one from another in us; divide, place apart and produce EGOISM; loses liberty and freedom; lastly bonds, diseases, agonies and slavery remains.

**6. WAY:** If any Person 1. by knowing the TRUTH
2. according to DESTINY
3. being CONSCIOUS
4. holding RESPONSIBILITY
5. without EGOISM

by allowing the LAWS OF NATURE with compassionate heart; by harmonizing in deep synchronicity with the entire universe; IS LIVING worldly, then that Person arrives the INNER SOUL.

# ప్రేమ సామ్రాజ్యం - అంతరాత్మ

## ప్రతి జీవిలోనూ ఒక్కటే అంతరాత్మ నివసిస్తున్నది.

**3. స్మృతి :** జరిగిపోయిన దాని గురించి చింత, విచారం అనవసరం, జరుగబోవు దాని గురించి భయం, ఆరాటం అప్రస్తుతం. కేవలం ఇప్పుడు - ఇక్కడ మన ఆవరణలో జరుగుతూ ఉన్నదే ప్రధానమైనది, విలువైనది, ఉపయోగమైనది. ప్రకృతిలో జరుగుతూఉన్న దానిపైననే మొత్తం దృష్టిని నిలిపి, పరిపూర్ణ ధ్యాసను కలిగి ప్రజ్ఞతో ప్రవర్తించాలి.

**4. బాధ్యత :** మన అంతరాత్మ చెప్పే మాటలను, జీవితంలో చేయవలసిన పనులను నిర్లక్ష్యం చేయకుండా, వాయిదాలు వేయకుండా, లోపాలు, దోషాలు లేకుండా, సాధ్యమైనంత తక్కువ కాల పరిమితిలో సంపూర్తిగా నిర్వర్తించాలి. ప్రతి క్షణం అత్యంత స్మృతి పూర్వకంగా ఉంటూ జాప్యం చేయకుండా మన జీవన కార్యాలన్నింటిని జాగ్రత్తగా సవ్యంగా పూర్తి చేయాలి.

**5. అహం :** వాగ్దానాలు, ఒప్పందాలు, సవాళ్లు, శపథాలు, ప్రతిజ్ఞలు, ప్రమాణాలు, పంతాలు, పట్టింపులు, ఒడంబడికలు, కట్టుబాట్లు, నియమాలు, నిబంధనలు, హామీలు మొదలగునవి కాలగతిలో మనలోని ఒకరిని మరొకరితో వేరుపరుస్తూ , విడదీసి దూరం చేసి అహంకారాన్ని కలిగిస్తాయి ; స్వేచ్ఛా , స్వతంత్రాలను పోగొడతాయి ; బంధాలను, రోగాలను, బాధలను, బానిసత్వాన్ని మిగులిస్తాయి.

**6. మార్గం :** ఏ వ్యక్తి అయితే

1. సత్యం తెలుసుకొని
2. విధిని అనుసరించి
3. స్మృతి లోనే ఉండి
4. బాధ్యతాయుతంగా
5. అహంకారం లేకుండా

ప్రకృతి న్యాయాలను కరుణార్ధ్రతా హృదయంతో అనుమతిస్తూ , సమస్త విశ్వంతోటి అవగాహనతో లయ బద్దంగా-శృతి కలుపుతూ , లౌకికంగా జీవిస్తూ ఉంటారో, వారు అంతరాత్మను చేరుకొంటారు.

# INDIVIDUAL LIVING in PREMA SAMRAJYAM

1. THAT LIFE, existing with liberty and freedom, WHICH IS blessed and bestowed by the entire existence naturally and moment to moment available to every human being impartially with balanced dharma, IS SPECIFIED BY the Prema Samrajyam as INDIVIDUAL LIVING.

2. The necessary Premises, Environment and Atmosphere are being formed in the Prema Samrajyam by the grace of the Nature
1) TO live with Liberty (without being controlled by anyone) and Freedom (without being under anyone's authority)
2) TO share Love
3) TO experience the Ecstasy conveniently.

3. In order TO fulfil the important natural needs and wishes (food, accommodation, facilities, training, earning etc.) FOR LIVING, the independent ownership lifestyle with right kriyas has been continuing in the Prema Samrajyam according to the Passage of Time IN the direction of achieving Individual Life Development.

4. There is an OPPORTUNITY TO spend the LIFE OF This World and Beyond World BY constantly experimenting the various Meditation Ways and many Practicing Methods present in the Spiritual Sciences such as Yoga, Tantra, Tao, Zen etc. and improving their life energies, will power and soul wealth in the PS Environment.

There is a WAY TO attain 1) Problem-free INDIVIDUAL LIFE with agreeable DHARMA and 2) Absolute LOVE in the PS.

5. I by the name ________________________________ strive to LIVE with fully understanding and experiencing INDIVIDUAL LIFE of PS without Self-deception by completely agreeing IT.

## TO LIVE IN THE PS, PERSONALLY I AM TELLING THESE WORDS:

# ప్రేమ సామ్రాజ్యంలోని వ్యక్తి పర జీవనం

1. ప్రకృతి సహజసిద్ధముగా సమస్త ఉనికి చేత ఆశీర్వాదం పొందుతూ, అనుగ్రహింపబడుతూ, క్షణక్షణం ప్రతి మానవునికి సమతుల్య ధర్మంతో పక్షపాతరహితంగా ప్రాప్తిస్తూ ఉన్న స్వేచ్ఛా, స్వతంత్రమైన జీవితాన్ని ప్రేమ సామ్రాజ్యం వ్యక్తి పర జీవనంగా పేర్కొంటుంది.

2. స్వేచ్ఛతో ( ఎవరి ఆధీనంలో లేకుండా ), స్వతంత్రంగా ( ఎవరి అధికారంలో ఉండకుండా ) జీవిస్తూ, ప్రేమను పంచుకొంటూ, ఆత్మానందాన్ని అనుభవించడానికి వీలుగా అవసరమైన పరిసరాలు, పర్యావరణం మరియు వాతావరణం ప్రకృతి అనుగ్రహంతో ప్రేమ సామ్రాజ్యంలో ఏర్పడుతూ ఉన్నవి.

3. జీవితమునకు ముఖ్యమైన ప్రకృతి సహజ అవసరములను, ఆశలను ( ఆహారం, వసతి, సౌకర్యాలు, శిక్షణ, సంపాదన మొదలగునవి ) తీర్చుకొనే విధంగా, వ్యక్తి పర జీవితాభివృద్ధిని సాధించగల దిశలో, సక్రియలతో కూడిన స్వతంత్ర యాజమాన్య జీవన విధానం ప్రేమ సామ్రాజ్యంలో కాల గమనం ప్రకారంగా కొనసాగుతూ ఉన్నది.

4. యోగా, తంత్ర, తావో, జెన్ మొదలగు ఆధ్యాత్మిక విజ్ఞాన శాస్త్రాల యందు గల వివిధ ధ్యాన మార్గములను, అనేక సాధనా పద్ధతులను సతతము ప్రయోగము చేస్తూ - తమ ప్రాణ శక్తులను, మనో బలాన్ని , ఆత్మ సంపదను పెంపొందించుకొంటూ, ఇహ, పర లోక జీవితాన్ని గడిపే అవకాశం మరియు ధర్మ సమ్మతమైన సమస్యలు లేని వ్యక్తి పర జీవితాన్ని, పరిపూర్ణ ప్రేమను పొందే మార్గం ఇక్కడ ఉన్నది.

5. ________________________ పేరు గల నేను ప్రేమ సామ్రాజ్యంలోని వ్యక్తి పర జీవనాన్ని సంపూర్ణంగా అంగీకరించి పూర్తిగా అవగాహన చేసుకొంటూ, అనుభవిస్తూ ఆత్మవంచన లేకుండా జీవించడానికి కృషి చేస్తాను.

## ప్రేమ సామ్రాజ్యంలో జీవించడానికి వ్యక్తి గతంగా చెప్పకొంటున్న మాటలు :

# PREMA SAMRAJYAM - WILL

1. WHEN thoughts are not channeled, unwatched and the WILL is roaming like vagabond, then your WILL behaves like your greatest enemy.

2. But the same WILL is transformed, if mastered - mastered by watchfulness, mastered by meditation. It becomes the greatest friend. Then it will help you as much as possible.


3. The WILL is like a ladder: if rungs are not there, it takes you downwards, if rungs are arranged it takes you upwards.

4. The WILL is like a door: if you are not careful, it throws you out, The same WILL takes you inward when guarded.

5. When Not Practicing, means - not staying properly in the selectiveless memory, the same WILL becomes anger, hatred, jealousy.

6. When Practicing, means - staying properly in the selectiveless memory, the same WILL becomes compassion, love and light.

# PREMA SAMRAJYAM - LIVING STEPS



# ప్రేమ సామ్రాజ్యం - మనస్సు

1. ఆలోచనలను సన్మార్గంలో ఉంచనపుడు, జాగ్రత్తగా గమనించనప్పుడు, మనసు తిరుగుబోతుగా ఉన్నప్పుడు నీ మనసే నీకు శత్రువు వలె ప్రవర్తిస్తుంది.

2. మనసును అవగాహన తోటి, ధ్యానం చేస్తూ ఆధీనంలో ఉంచుకున్నప్పుడు అది పరిణామం చెందుతుంది. అది పరమ మిత్రుడిగా మారిపోతుంది. అప్పుడు అది నీకు సాధ్యమైనంత సహాయం చేస్తుంది.


3. మనస్సు ఒక నిచ్చెన లాంటిది. మెట్లు లేనప్పుడు దానిపై నుండి నీవు దిగజారతావు. మెట్లు అమర్చినప్పుడు అది నిన్ను పైకి తీసుకెళుతుంది.

4. మనస్సు ఒక ద్వారం లాంటిది. జాగ్రత్తగా ఉండనప్పుడు మనసు నిన్ను బయట పడదోస్తుంది. కాపలా కాసినప్పుడు అదే మనసు నిన్ను లోపలికి తీసుకెళుతుంది.

5. సాధన చేయనపుడు అంటే ఎంపిక లేని స్మృతిలో సవ్యంగా ఉండనపుడు మనసు క్రోధంగా, అసూయగా, అసహ్యంగా మారుతుంది.

6. సాధన చేసినపుడు అంటే ఎంపిక లేని స్మృతిలో సవ్యంగా ఉన్నపుడు అదే మనసు కరుణా, ప్రేమ, జ్యోతిగా మార్పు చెందుతుంది.

# ప్రేమ సామ్రాజ్యం - జీవన మెట్లు



# PS - VISITORS INTERFACE

1. The Visitors Interface is organizing the complete information and details of Visitors, who are being introduced to the PS and have been associated with the PS so far.

2. The Visitors Interface consists of some Application Programs and necessary Sophisticated Computer Hardware. The VI uses THEM to Collect, Save and Maintain all the data associated with the Visitors completely from time to time.

3. The Visitors Interface Updates and Manages the following details related to the Visitors moment by moment:

   1) The Identity Information of Persons who have been and are being introduced as Visitors to the PS.

   2) Personally conveyed details to the PS and enquired information from the PS by the Visitors.

   3) The Life related Answers, Solutions, Opportunities and Essentials expected individually from the PS by the Visitors.

   4) The Login and Logout Records of the Visitors, written when the Visitors entered and exited from the PS.

   5) The Termination Records of the Persons, who completed their termination as Visitors to the PS.

4. The VI will prepare and provide the Recognition Documents, Visitor-Contribution Cards, Termination Documents, Entry-Exit Reports etc. to the Visitors Individually in their names as per their request.

5. The VI completely illustrate and inform without any doubts to the Visitors regarding the Information and matters asked by them. The VI CONVEYS the required Hints, Procedures and Methods to Utilize the PS FOR their Individual Living TO the Visitors as per their wish.

# ప్రేమ సామ్రాజ్యం - Visitors Interface

1. ప్రేమ సామ్రాజ్యంనకు పరిచయం అవుతున్న మరియు ప్రేమ సామ్రాజ్యంతో ఇప్పటివరకు సంబంధము కలిగిఉన్న Visitors యొక్క పూర్తి సమాచారాన్ని, వివరాలను Visitors Interface అనేది organize చేస్తూ ఉంటుంది.

2. Visitors Interface కొన్ని Application Programs ను మరియు అవసరమైన Sophisticated Computer Hard Ware ను కలిగి ఉంటుంది. వీటిల్ని ఉపయోగించుకొని Visitors కు సంబంధించిన విషయాలన్నింటిని సంపూర్తిగా ఎప్పటికప్పుడు సేకరించి భద్రపరుస్తూ Maintain చేస్తూఉంటుంది.

3. Visitors Interface, Visitors కు సంబంధించిన ఈ క్రింది వివరాలను క్షణక్షణం Update చేసి Manage చేస్తూఉంటుంది :

1) ప్రేమ సామ్రాజ్యంనకు Visitor గా పరిచయం అయిన మరియు పరిచయం అవుతూఉన్న వ్యక్తుల గుర్తింపు సమాచారం.
2) Visitors గా ఉన్న వ్యక్తులు ప్రేమ సామ్రాజ్యంనకు వ్యక్తి గతంగా తెలుపుకొన్న మరియు అడిగిన విషయాలు.
3) Visitors గా ఉన్న వ్యక్తులు ప్రేమ సామ్రాజ్యంనుండి వ్యక్తి పరంగా ఆశించిన జీవన సంబంధమైన సమాధానాలు, పరిష్కారాలు, అవకాశాలు, అవసరాలు.
4) ప్రేమ సామ్రాజ్యంలోనకి Visitors గా ఉన్న వ్యక్తులు ప్రవేశించిన మరియు ప్రేమ సామ్రాజ్యంలో నుండి నిష్క్రమించిన సమాచార వివరాలు.
5) ప్రేమ సామ్రాజ్యంనకు Visitor గా ఉండటాన్ని పూర్తిగా ముగించుకొన్న మరియు ముగించుకొంటున్న వ్యక్తుల ముగింపు సమాచారం.

4. Visitors Interface, Visitors కు వ్యక్తి పరంగా వారి వారి పేర్ల మీదన గుర్తింపు పత్రాలను, Visitor - Contribution Card లను, ముగింపు పత్రాలను మొదలగు వాటిని వారి యొక్క అభ్యర్థన మేరకు తయారు చేసి అందజేస్తూ ఉంటుంది.

5. Visitors Interface, Visitors కు వారు అడిగిన సమాచారాన్ని, విషయాలను సందేహాలు లేకుండా సంపూర్తిగా విశదీకరించి, తెలియపరుస్తూ ఉంటుంది. వారికి అవసరమైన సూచనలను మరియు వారి వ్యక్తి పర జీవనము కొరకు ప్రేమ సామ్రాజ్యంను ఉపయోగించుకొనే విధానాలను , పద్ధతులను వారి విన్నపము మేరకు తెలియజేస్తుంది.

# VISITOR – HINTS

1. Any Person can introduce himself/herself as a Visitor to the PS 1) TO know the introductory contents of PS and 2) TO get Hints, Support and Information related to the Individual Living and Kriya Based Living.

2. Any Person can take "PS-INTRODUCTION" booklet from the Visitors Interface and can know the basic details about the PS by reading it.

3. Any Person can take "PS-VISITOR" booklet from the Visitors Interface and can understand all the things associated with the VISITOR by studying it completely.

4. If Any Person wants TO be a VISITOR to the PS, then that Person 1) should reach the Visitors Interface, 2) provide the Personal Information specified for the VISITOR, 3) and obtain the Recognition Document, 4) thereafter have the identity as a VISITOR to the PS.

---

5. In order to be recognized as a VISITOR to the PS, that Person can 1) Consult at Visitors Interface 2) Provide the Proof Document of Date of Birth recognized in their name and the Proof Document of Address recognized in their name 3) Give the below indicated Personal details with WITNESS in visual form verbally and then introduce as a VISITOR.

1) Full Name 2) Address 3) Contact Number
4) Date of Birth, Age 5) Family details 6) Marital status
7) Languages known to be able to speak, write and read clearly
8) Educational Qualifications 9) Computer Knowledge etc.

# Visitor - సూచనలు

1. ఏ వ్యక్తి అయినా ప్రేమ సామ్రాజ్యంయొక్క పరిచయ విషయాలను తెలుసు కొనుటకు, వ్యక్తి పర జీవనమునకు , క్రియా పర జీవనమునకు సంబంధించిన సూచనలను, ఆధారమును, సమాచారమును పొందుటకొరకు, ప్రేమ సామ్రాజ్యంనకు Visitor గా పరిచయం చేసుకొనవచ్చును.

2. ఏ వ్యక్తి అయినా Visitors Interface దగ్గర నుండి, " ప్రేమ సామ్రాజ్యం-పరిచయం " బుక్‌లెట్‌ను అడిగి తీసుకొని, ప్రేమ సామ్రాజ్యం గురించిన ప్రాథమిక వివరాలను చదివి తెలుసుకొనవచ్చును.

3. ఏ వ్యక్తి అయినా Visitors Interface దగ్గర నుండి, " ప్రేమ సామ్రాజ్యం-Visitor " బుక్‌లెట్‌ను అడిగి తీసుకొని, Visitor కు సంబంధించిన విషయాలన్నింటిని పూర్తిగా చదివి అర్థం చేసుకొనవచ్చును.

4. ఏ వ్యక్తి అయినా " ప్రేమ సామ్రాజ్యంనకు Visitor గా ఉండాలి " అని అనుకొంటే , ఆ వ్యక్తి Visitors Interface ను చేరుకొని, అక్కడ Visitor కి సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని తెలుపుకొని తమ పేరు మీదన గుర్తింపు పత్రంను పొంది, ప్రేమ సామ్రాజ్యంనకు Visitor గా గుర్తింపును కలిగి ఉండవచ్చును.

5. ప్రేమ సామ్రాజ్యంనకు Visitor గా గుర్తింపును కలిగిఉండటానికి, ఆ వ్యక్తి Visitors Interface వద్ద సంప్రదించి , తమ పేరు మీదన గుర్తింపు కలిగి ఉన్న పుట్టిన తేది నిరూపణ పత్రంను మరియు తమ పేరు మీదన గుర్తింపు కలిగి ఉన్న చిరునామా నిరూపణ పత్రంను అందజేసి; ఈ క్రింద సూచించిన కొన్ని వ్యక్తి గత వివరాలను దృశ్య రూపంలో సాక్ష్యం ఇస్తూ , మౌఖికంగా తెలుపుకొని Visitor గా పరిచయం చేసుకొనవచ్చును.

1. పూర్తి పేరు
2. చిరునామా
3. Contact Number
4. పుట్టిన తేది, వయస్సు
5. కుటుంబ వివరాలు
6. వివాహ స్థితి
7. స్పష్టంగా మాట్లాడగల, వ్రాయగల, చదవగల తెలిసిన బాషలు
8. విద్యార్హతలు
9. కంప్యూటర్ పరిజ్ఞానం

మొదలగు వివరాలు.

# VISITOR – HINTS

6. After being introduced as a Visitor, obtain 3 copies of the Recognition Document in their name as VISITOR to the PS from the Visitors Interface.

Sign the 3 Visitor Recognition Documents (VR RD) existing in their name by agreeing them authentically and Submit them at Visitors Interface.

The Visitors Interface also thoroughly examines those Visitor Recognition Documents and authenticate them. From then on identifies the Person as a Visitor to the PS, stores 1 copy in the PS and gives 2 copies to the Visitor.

The Person, who is introduced as a Visitor, tell this to family members and keep safely 1 copy of VR RD in his/her current residential house. Another copy should be kept with them at all times. That way any Person can have Recognition as a Visitor to the PS.

---

7. The Visitor must show VR RD existing in their name at Visitors Interface each time when entering inside the PS Environment.

The Visitor should not enter inside the PS Environment without VR Recognition Document existing in their name.

Whenever needed, a Visitor can obtain a copy of the Recognition Document in their name by paying the appropriate fee under PS Contribution at the Visitors Interface.

8. A Visitor can consult and ask at the Visitors Interface 1) to clarify their doubts, hesitations and questions 2) to know and understand clearly necessary solutions, hints and matters related to the PS.

9. A Visitor can wander in the premises of the PS by following the Natural Laws. A Visitor can ask and know the things established in the Environment and utilize them for their individual needs. A Visitor can spend TIME with relaxation by experiencing absolute liberty and freedom.

# Visitor – సూచనలు

6. **Visitor** గా పరిచయం అయిన తర్వాత, ప్రేమ సామ్రాజ్యంనకు **Visitor** గా తమ పేరు మీదన ఉన్న గుర్తింపు పత్రంను 3 కాపీలు **Visitors Interface** దగ్గర నుండి పొందవలెను.

తమ పేరు మీదన ఉన్న **Visitor** గుర్తింపు పత్రాలను తామే సంతకం చేసుకొని, వాటిల్ని ప్రామాణికంగా అంగీకరిస్తూ **Visitors Interface** వద్ద అందజేయవలెను.

ఆ గుర్తింపు పత్రాలను **Visitors Interface** కూడా పూర్తిగా పరిశీలించి, అప్పటి నుండి ఆ వ్యక్తిని ప్రేమ సామ్రాజ్యంనకు ఒక **Visitor** గా గుర్తించి, 1 కాపీని ప్రేమ సామ్రాజ్యంనందు భద్రపరుస్తుంది మరియు 2 కాపీలను **Visitor** కు అందిస్తుంది.

**Visitor** గా పరిచయం అయిన వ్యక్తి ఆ గుర్తింపు పత్రాలలో 1 కాపీని, తమ కుటుంబ సభ్యులకు తెలుపుకొని, తమకు సంబంధించిన ప్రస్తుత నివాస గృహము నందు భద్రపరుచుకొనవచ్చును. మరియొక కాపీని ఎల్లప్పుడు తమ వెంట ఉంచుకొనవలెను. ఆ విధముగా ప్రేమ సామ్రాజ్యంనకు **Visitor** గా గుర్తింపును కలిగి ఉండవచ్చును.

---

7. <u>ప్రేమ సామ్రాజ్యంలోనకి **Visitor** గా ప్రవేశించే ప్రతి సారి తప్పని సరిగా తమ పేరు మీదన ఉన్న గుర్తింపు పత్రంను **Visitors Interface** వద్ద చూయించవలెను.</u>

**Visitor** గా తమ పేరు మీదన ఉన్న గుర్తింపు పత్రం తమ వద్ద లేకుండా, ఎప్పుడూ కూడా ప్రేమ సామ్రాజ్యం లోనకి ప్రవేశించరాదు.

ఎప్పుడైనా **Visitor** కు గుర్తింపు పత్రం అవసరమైనచో, తగిన వెలను **Visitors Interface** వద్ద **PS CONTRIBUTION** క్రింద చెల్లించి **Visitor** గా తమ పేరు మీదన ఉన్న గుర్తింపు పత్రం కాపీని పొందవచ్చును.

8. **Visitor** గా ఉన్న వ్యక్తి తమకు కలిగే సందేహాలను, సంకోచాలను, ప్రశ్నలను; తమకు అవసరమైన పరిష్కారాలను, సూచనలను, విషయాలను **Visitors Interface** వద్ద సంప్రదించి, అడిగి తెలుసుకొనవచ్చును, స్పష్టముగా అర్థం చేసుకొనవచ్చును.

9. ప్రేమ సామ్రాజ్యం యొక్క పరిసరాలలో ప్రకృతి న్యాయాలను పాటిస్తూ సంచరించవచ్చును మరియు పర్యావరణములో ఏర్పడి ఉన్న వాటిని అడిగి తెలుసుకొని, తమ వ్యక్తి పర అవసరాలకు ఉపయోగించుకొనవచ్చును; పరిపూర్ణమైన స్వేచ్ఛా , స్వతంత్రాలను అనుభవిస్తూ విశ్రాంతిగా కాలం గడుపవచ్చును.

# VISITOR - ENTRY AND EXIT PROCEDURE

1. Whenever any Visitor decides to "Enter and Spend time in the PS", he/she shall enter, roam, spend time and leave the PS only DURING the time period specified in THE VISITORS-TIME PERIOD.

| VISITORS - TIME PERIOD |
|---|
| 10:30 AM TO 4:00 PM |

2. Any Visitor can enter PS by providing Visual Evidence of their entry information at the Visitors Interface through "Entry Permission Request".

3. Any Visitor when going outside from PS, he/she can leave PS by providing Visual Evidence of their exit information at the Visitors Interface through "Entry Permission Reqest".

4. Any Visitor can Enter, Spend some time and Leave the PS Environment without any Visitor-Contribution Card only 3 times in their Individual Life.

5. Any Visitor can obtain a Visitor-Contribution Card in their name BY contributing the current equivalent value for that VISITOR-CONTRIBUTION CARD at Visitors Interface.

| | |
|---|---|
| **Visitor - Contribution Card Worth:** | |

6. Any Visitor can Enter, Stay some time and Leave the Prema Samrajyam Environment only during the ALLOTTED TIME PERIOD BY using the VISITOR-CONTRIBUTION CARD in their name.

7. In this way, any Visitor can Enter, Stay some time and Leave the PS Environment any number of times using the incomplete and unexpired Visitor Contribution Cards in their name.

# Visitor - ప్రవేశ మరియు బయటకు వెళ్లు విధానము

1. ఏ **Visitor** అయినా ఎప్పుడైనా " ప్రేమ సామ్రాజ్యంలోనకి ప్రవేశించి కాలం గడుపాలి. " అని నిశ్చయించుకొంటే, **VISITORS - TIME PERIOD** లో తెలిపిన కాల వ్యవధిలో మాత్రమే ప్రేమ సామ్రాజ్యంలోనకి ప్రవేశించి, సంచరించి, కాలం గడిపి బయటకు వెళ్లిపోవలయును.

| VISITORS - TIME PERIOD |
|---|
| 10:30 AM TO 4:00 PM |

2. ఏ **Visitor** అయినా " ప్రవేశ అనుమతి మనవి " ద్వారా తమ ప్రవేశ సమాచారమును **Visitors Interface** వద్ద దృశ్య రూపంలో సాక్ష్యం ఇస్తూ తెలుపుకొని, ప్రేమ సామ్రాజ్యం లోనకి ప్రవేశించవచ్చును.

3. ఏ **Visitor** అయినా ప్రేమ సామ్రాజ్యంలోనుండి బయటకు వెళ్లేటప్పడు, " ప్రవేశ అనుమతి మనవి " ద్వారా తమ నిష్క్రమణ సమాచారమును **Visitors Interface** వద్ద దృశ్య రూపంలో సాక్ష్యం ఇస్తూ తెలుపుకొని, ప్రేమ సామ్రాజ్యంనుంచి బయటకు వెళ్లిపోవచ్చును.

4. ఏ **Visitor** అయినా తమ వ్యక్తి పర జీవితములో కేవలం ఏవైనా 3 సార్లు మాత్రమే **Visitor - Contribution Card** లేకుండా ప్రేమ సామ్రాజ్యం లోనకి ప్రవేశించి, కాలం గడిపి, బయటకు వెళ్లిపోవచ్చును.

5. ఏ **Visitor** అయినా **Visitors Interface** వద్ద **Visitor - Contribution Card** కు అప్పటికి ఉన్న సరిసమానమైన మూల్యమును చెల్లించి తమ పేరు మీదన ఉండే ఒక **Visitor - Contribution Card** ను పొందవచ్చును.

| Visitor - Contribution Card Worth: | |
|---|---|

6. ఏ **Visitor** అయినా తమ పేరు మీదన ఉన్న **Visitor - Contribution Card** ను ఉపయోగించుకొని, కేటాయించిఉన్న కాల వ్యవధిలో మాత్రమే, ప్రేమ సామ్రాజ్యంలోనకి ప్రవేశించి, కాలం గడిపి, బయటకు వెళ్లిపోవచ్చును.

7. ఈ విధముగా ఏ **Visitor** అయినా తమ పేరు మీదన ఉన్న పూర్తి కాని కాలం చెల్లని **Visitor - Contribution Cards** లను ఉపయోగించుకొని ఎన్ని సార్లు అయినా ప్రేమ సామ్రాజ్యంలోనకి ప్రవేశించి, కాలం గడిపి, బయటకు వెళ్లిపోవచ్చును.

# VISITOR - ENTRY PERMISSION REQUEST

1. Before entering the PS Environment, any Visitor must write down their Entry information in the Visitors Entry List at the Visitors Interface and give visual evidence of their Entry.

In that way, ONLY after requesting Permission to Enter inside the PS, one can Enter and Spend time in the PS Environment.

## Visitors Entry List

| Entry No. | Entry Time | Entry Date | Recognition Number |
|---|---|---|---|
| | | | |

| Visitor Name | Purpose | Signature | Witness file | Remarks |
|---|---|---|---|---|
| | | | | |

**Entry Information to be written in the Visitors Entry List:**

1. **Entry No. :**
2. **Entry Time :**
3. **Entry Date :**
4. **Recognition Number :**
5. **Visitor Name :**
6. **Purpose :**
7. **Signature :**
8. **Witness file :**

# Visitor - ప్రవేశ అనుమతి మనవి

1. ఏ **Visitor** అయినా ప్రేమ సామ్రాజ్యంలోనకి ప్రవేశించేముందు, **Visitors Interface** వద్ద తమ ప్రవేశ సమాచారమును **Visitors Entry List** లో వ్రాతపూర్వకంగా తెలుపుకొంటూ, దృశ్య రూపములో సాక్ష్యం ఇవ్వవలయును. ఆ విధముగా ప్రేమ సామ్రాజ్యంలోనకి ప్రవేశించుటకు అనుమతిని మనవి చేసుకొన్న తరువాతనే ప్రేమ సామ్రాజ్యం లోనకి ప్రవేశించి కాలం గడుపవచ్చును.

## Visitors Entry List

| Entry No. | Entry Time | Entry Date | Recognition Number |
|---|---|---|---|
| | | | |

| Visitor Name | Purpose | Signature | Witness file | Remarks |
|---|---|---|---|---|
| | | | | |

**Visitors Entry List**లో వ్రాయవలసిన ప్రవేశ సమాచారము :

1. **Entry No.** ప్రవేశ నెంబరు :
2. **Entry Time** ప్రవేశ సమయం :
3. **Entry Date** ప్రవేశ తేది :
4. **Recognition Number** గుర్తింపు నెంబరు :
5. **Visitor Name** **Visitor** పేరు :
6. **Purpose** ఉద్దేశము :
7. **Signature** సంతకము :
8. **Witness file** సాక్ష్యం :

# VISITOR - ENTRY PERMISSION REQUEST

2. Before going outside of the PS Environment, that Visitor must write down their Exit information in the Visitors Exit List at the Visitors Interface and give visual evidence of their Exit.

In that way, by indicating their Exit from the Prema Samrajyam, one can go outside of the PS Environment.

## Visitors Exit List

| Exit No. | Entry No. | Exit Time | Exit Date | Recognition Number |
|---|---|---|---|---|
| | | | | |

| Visitor Name | Note | Signature | Witness file | Remarks |
|---|---|---|---|---|
| | | | | |

**Exit Information to be written in the Visitors Exit List:**

1. **Exit No. :**
2. **Entry No. :**
3. **Exit Time :**
4. **Exit Date :**
5. **Recognition Number :**
6. **Visitor Name :**
7. **Note :**
8. **Signature :**
9. **Witness file :**

# Visitor - ప్రవేశ అనుమతి మనవి

2. ఏ Visitor అయినా ప్రేమ సామ్రాజ్యంలో నుండి బయటకు వెళ్ళిపోయె ముందు, Visitors Interface వద్ద తమ నిష్క్రమణ సమాచారమును Visitors Exit List లో వ్రాతపూర్వకంగా తెలుపుకొంటూ, దృశ్య రూపములో సాక్ష్యం ఇవ్వవలయును. ఆ విధముగా ప్రేమ సామ్రాజ్యంలో నుండి నిష్క్రమించుటకు మనవి చేసుకొని, ప్రేమ సామ్రాజ్యంలో నుండి బయటకు వెళ్ళిపోవచ్చును.

## Visitors Exit List

| Exit No. | Entry No. | Exit Time | Exit Date | Recognition Number |
|---|---|---|---|---|
| | | | | |

| Visitor Name | Note | Signature | Witness file | Remarks |
|---|---|---|---|---|
| | | | | |

**Visitors Exit Listలో వ్రాయవలసిన నిష్క్రమణ సమాచారము :**

1. Exit No. — నిష్క్రమణ నెంబరు :
2. Entry No. — ప్రవేశ నెంబరు :
3. Exit Time — నిష్క్రమణ సమయం :
4. Exit Date — నిష్క్రమణ తేది :
5. Recognition Number — గుర్తింపు నెంబరు :
6. Visitor Name — Visitor పేరు :
7. Note — జ్ఞాపిక :
8. Signature — సంతకము :
9. Witness file — సాక్ష్యం :

# NATURAL LAWS TO BE PRACTICED INSIDE THE PS

As I am spending the 'Together Life' with the persons living in the PS, I SWEAR - with full will, with complete acceptance, with the witness of my inner soul, without any pressure - to the PS that I will live by practicing the Natural Laws mentioned below so that what I say and do will not cause any problems in the lives of others.

1. I do not rob, I do not waste and I do not utilize and behave in the manner like polluting, spoiling, destroying... the nature, premises, environment, all kinds of physical wealth, natural resources and peaceful atmosphere of the Prema Samrajyam.

## THE LAW OF GRAVITATION:

2. I do not hurt the WILLS of PS Persons by doing envy and hatred deeds like causing troubles, creating obstacles, implicating into the problems to the persons living inside the PS. I do not injure the Hearts of PS Persons, by telling words as if what happened in time did not happen, as if what did not happen happened, by doing deception.

3. I do not annoy PS Persons and make them agonies with my will, words and actions by applying cruel mental instincts like scolding, threatening, blaming, persecuting, torturing, pressurizing, coercing, bluffing. I do not harm, oppress their liberty, freedom and Individual life.

4. I do not interfere in the elapsed life of the Persons living inside the PS without taking their permission, I do not intervene into their works, I do not impede while they are doing works. I do not talk by derogating, by denigrating the personal issues related to the PS Persons. I do not behave in a way that provokes them and makes them angry and exasperated. I do not steal their belongings, I do not disturb and cause trouble such that they can't utilize their belongings.

## THE LAW OF LEVITATION:

5. Every moment I spend here - I should be dependent on myself, i.e. I should take care of my maintenance, nurture, protection. I should live with absolute liberty and freedom by practicing Dharma Chakra, without being under the control or authority of anyone and without keeping anything or anyone under my control or authority. The responsibility to conserve my mental and physical health is entirely mine.

## THE LAW OF EXISTENCE:

6. I spend my 'Together Life' with all PS Persons according TO the 'Living Kriya Principles' BY following the established instructions, dharmas, duties, procedures and Natural Laws - which are designed FOR spending impartial complete 'individual life' and gradual 'Together Life' to reach the INNER SOUL BY all the persons living in the PS together unitedly.

# ప్రేమ సామ్రాజ్యంలో పాటించవలసిన ప్రకృతి న్యాయాలు

ప్రేమ సామ్రాజ్యంలో జీవిస్తున్న వ్యక్తులతో సహజీవనం గడుపుతూ ఉన్నందున, నేను చెప్పే మాటలు, చేసే పనులు మిగతావారి జీవితాలకు సమస్యలు కలుగకుండా ఉండటానికి ఈ క్రింద తెలిపిన ప్రకృతి న్యాయాలను మనస్ఫూర్తిగా, ఏ విధమైన ఒత్తిడి లేకుండా అంతరాత్మ సాక్షిగా సంపూర్ణ అంగీకారంతో ఆచరిస్తూ జీవిస్తానని ప్రేమ సామ్రాజ్యంకు ప్రమాణం చేస్తున్నాను.

1. నేను ప్రేమ సామ్రాజ్యం యొక్క ప్రకృతిని, పరిసరాలను, పర్యావరణాన్ని , అన్ని రకాల సంపదలను, సహజ వనరులను, ప్రశాంత వాతావరణాన్ని దోచుకొనను, వ్యర్థంచేయను, కలుషితం చేయు విధంగా, నాశనం చేయు విధంగా ప్రవర్తించను, ఉపయోగించను.

2. నేను ప్రేమ సామ్రాజ్యంలో జీవిస్తున్న వ్యక్తులకు ఇబ్బందులు కలిగించడం, ఆటంకాలు ఏర్పరచడం, సమస్యలలో ఇరికించడం మొదలగు అసూయా ద్వేషపూరిత పనులతో వారి మనస్సులను నొప్పించను, కాలగమనంలో జరిగినది జరుగనట్లుగా, జరగనిది జరిగినట్లుగా మాటలు చెప్పి వంచన చేసి వారి హృదయాలను గాయపరచను.

3. నేను ప్రేమ సామ్రాజ్యంలో జీవిస్తున్న వ్యక్తులను తిట్టడం, బెదిరించడం, నిందించడం, పీడించడం, హింసించడం, ఒత్తిడి చేయడం, బలవంత పెట్టడం, వంచన చేయడం మొదలగు క్రూరమైన మానసిక ప్రవృత్తులను ప్రయోగించి మనసుతో, మాటలతో, కర్మలతో వారిని బాధ పెట్టను, వేదనలకు గురి చేయను, వారి యొక్క స్వేచ్ఛా, స్వతంత్రాలకు, వ్యక్తి పర జీవనానికి హాని, కీడు కలిగించను.

4. నేను ప్రేమ సామ్రాజ్యంలో జీవిస్తున్న మనుషుల వ్యక్తి గత జీవితంలో వారి అనుమతి తీసుకోకుండా జోక్యం చేసుకోను, వారి పనులలో తల దూర్చను, వారు పనులు చేస్తున్నప్పుడు అడ్డుపడను. వారికి సంబంధించిన వ్యక్తిగత విషయాలను చులకన చేస్తూ, కించ పరుస్తూ మాట్లాడను, వారికి ఉద్రేకము, క్రోధము కలిగే విధంగా రెచ్చగొడుతూ ప్రవర్తించను. వారికి సంబంధించిన వస్తువులను దొంగలించడం, వాటిని ఉపయోగించుకోనీయకుండా ఆటంకపరుస్తూ ఇబ్బంది కలిగించడం చేయను.

5. ఇక్కడ గడిపే ప్రతి క్షణం నా పైన నేనే ఆధారపడి, అంటే నా పాలన , పోషణ, సంరక్షణా నేనే చూసుకొంటూ, ఎవరి ఆధీనంలోనూ, అధికారంలోనూ ఉండకుండా మరియు దేనిని, ఎవరినీ ఆధీనంలోనూ, అధికారంలోనూ ఉంచుకోకుండా, పరిపూర్ణ స్వేచ్ఛతో, స్వతంత్రంగా ధర్మ చక్రాన్ని ఆచరిస్తూ జీవించాలి. నా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని సంరక్షణ చేసుకొనవలసిన బాధ్యత సంపూర్తిగా నాదే అయి ఉన్నది.

6. ప్రేమ సామ్రాజ్యంలో జీవిస్తున్న వ్యక్తులందరూ కలసి ఏకమై, పక్షపాత రహితం అయిన సంపూర్ణమైన వ్యక్తి పర జీవనం, క్రమమైన సహజీవనం గడుపుట కొరకు, అంతరాత్మను చేరుకొనుట కొరకై - తీసుకొన్న జీవన క్రియా సూత్రాలు ప్రకారమే, ఏర్పరచుకొన్న సూచనలను, ధర్మాలను, విధులను, విధానాలను, ప్రకృతి న్యాయాలను అనుసరించే నా సహజీవితాన్ని వారందరితో గడుపుతాను .

# TERMINATION AS A VISITOR

1. In the course of Time, Any Visitor, at any time without showing any reason, can end up being a Visitor to the PS without any objections.

Any Person can leave their identity as a Visitor to the PS by consulting at the Visitors Interface and stating their termination matter.

After declaring their Termination with witness as a Visitor to the PS, obtain 3 copies of the Visitor Termination Document in their name from the Visitors Interface.

Sign the 3 Visitor Termination Documents (VR TD) existing in their name by agreeing them authentically and Submit them at Visitors Interface.

The Visitors Interface also thoroughly examines those Visitor Termination Documents and authenticate them. Until then the identity of that Person existing as a Visitor to the PS will be terminated completely. The Visitors Interface stores 1 copy of the Termination Document in the PS and gives 2 copies of IT to the Visitor.

In the passage of time, from then on that Person will not have the Identity as a Visitor to the PS. There will be no entry also into the PS as a Visitor and will no longer be considered that Person as a Visitor to the PS.

2. Any Visitor can take "PS-PARTIAL FRIEND" booklet from the Friends Interface and can understand all the things associated with the Partial Friend by studying it completely.

If Any Visitor possess the eligibilities and competences as per the specified hints in the "PS-PARTIAL FRIEND" Booklet, that Visitor has the Opportunity to grow from the Visitor Level to the Partial Friend Level of the PS.

# Visitor గా ముగింపు

1. ఏ **Visitor** అయినా కాలగతిలో ఎప్పుడైనా ఎటువంటి కారణాలు చూపకుండా, ఏవిధమైన అభ్యంతరాలు లేకుండా ప్రేమ సామ్రాజ్యంనకు **Visitor** గా ఉండటాన్ని ముగించుకొనవచ్చును.

**Visitors Interface** వద్ద సంప్రదించి తమ ముగింపు విషయమును తెలుపుకొని, ప్రేమ సామ్రాజ్యంనకు **Visitor** గా ఉన్న తమ గుర్తింపును వదలుకొనవచ్చును.

ప్రేమ సామ్రాజ్యంనకు **Visitor** గా తమ ముగింపును సాక్ష్యంతో తెలుపుకొన్న తర్వాత, తమ పేరు మీదన ఉన్న **Visitor** ముగింపు పత్రంను 3 కాపీలు **Visitors Interface** దగ్గర నుండి పొందవలెను.

తమ పేరు మీదన ఉన్న **Visitor** ముగింపు పత్రాలను తామే సంతకం చేసుకొని, వాటిల్ని ప్రామాణికంగా అంగీకరిస్తూ **Visitors Interface** వద్ద అందజేయవలెను.

ఆ **Visitor** ముగింపు పత్రాలను **Visitors Interface** కూడా పూర్తిగా పరిశీలించి, అప్పటి వరకు ఆ వ్యక్తికి ప్రేమ సామ్రాజ్యంనకు ఒక **Visitor** గా ఉన్న గుర్తింపును పూర్తిగా ముగించి వేస్తుంది, 1 కాపీని ప్రేమ సామ్రాజ్యంనందు భద్రపరుస్తుంది మరియు 2 కాపీలను ఆ **Visitor** కు అందజేస్తుంది.

కాల గమనంలో అప్పటినుండి ఆ వ్యక్తికి ప్రేమ సామ్రాజ్యంనకు **Visitor** గా గుర్తింపు ఉండదు; **Visitor** గా ప్రేమ సామ్రాజ్యం లోనికి ప్రవేశము కూడా ఉండదు. ఒక **Visitor** గా ప్రేమ సామ్రాజ్యం యొక్క పరిగణలోన ఉండరు.

---

2. ఏ **Visitor** అయినా **Friends Interface** వద్ద సంప్రదించి, అక్కడ నుండి "ప్రేమ సామ్రాజ్యం-**Partial Friend**" బుక్‌లెట్‌ను అడిగి తీసుకొని, **Partial Friend** కు సంబంధించిన విషయాలన్నింటిని పూర్తిగా చదివి అర్థం చేసుకొనవచ్చును.

ఏ **Visitor** అయినా, "ప్రేమ సామ్రాజ్యం - **Partial Friend**" బుక్‌లెట్ నందు తెలియపరచి ఉన్న సూచనల ప్రకారముగా, అర్హతలను మరియు యోగ్యతలను కలిగి ఉన్నచో, ప్రేమ సామ్రాజ్యంనకు **Visitor** స్థాయి నుండి **Partial Friend** స్థాయికి ఎదిగి ఉండగల అవకాశము ఉన్నది.

# TERMINATION AS A VISITOR

3. If any Visitor determines to grow to the Partial Friend level of the PS, that Visitor should obtain the Termination Document with authentication from the Visitor Interface after spending the time by entering inside the PS Environment atleast 3 times and by terminating their identity existing as a Visitor to the PS.

In the course of time, Any Person at any time, by submitting their Visitor Termination Document at the FRIENDS INTERFACE and by fulfilling the Procedures specified in the "PS-PARTIAL FRIEND" booklet, can grow to the Partial Friend Level of the PS.

# Visitor గా ముగింపు

3. ఏ **Visitor** అయినా " ప్రేమ సామ్రాజ్యంనకు **Partial Friend** స్థాయికి ఎదిగి ఉండాలి. " అని నిశ్చయించుకొంటే ; ఆ **Visitor**, ప్రేమ సామ్రాజ్యంలోనకి కనీసం ఏవైనా 3 సార్లు ప్రవేశించి కాలం గడిపిన తరువాత, ప్రేమ సామ్రాజ్యంనకు ఒక **Visitor** గా ఉన్న తమ గుర్తింపును పూర్తి చేసుకొని, **Visitors Interface** వద్ద నుండి ప్రామాణికతతో కూడిన **Visitor** ముగింపు పత్రాన్ని పొంది ఉండవలెను.

ఏ వ్యక్తి అయినా కాలగతిలో ఎప్పుడైనా తమ **Visitor** ముగింపు పత్రంను **Friends Interface** వద్ద అందజేసి, " ప్రేమ సామ్రాజ్యం - **Partial Friend** " బుక్‌లెట్ నందు తెలియపరచి ఉన్న విధానములను అచరించి, ప్రేమ సామ్రాజ్యంనకు **Partial Friend** స్థాయికి ఎదిగి ఉండవచ్చును.

# PREMA SAMRAJYAM - LIVING STEPS

